ప్రజాశక్తి

బుధవారం 17 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

పొగాకు కొంటారా..లేదా.?

- ఇంకొన్ని రోజులు పోతే పనికిరాదు..
- ధ్వజమెత్తిన బర్లీ పొగాకు రైతులు

అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేస్తున్న పొగాకు రైతులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

'మా పొగాకు అసలు కొంటారా.? లేదా.? నెల నుండి సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు. పొగాకు దాచుకొనేందుకు వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.. పొగాకు ఇంకా ఎక్కువ రోజులు ఉంటే దేనికీ పనికిరాదు.. మాకు సమాధానం చెప్పే వరకు కదలనీయబోం' అని రైతులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు ఎదుట ధ్వజమెత్తారు. మండల పరిధిలోని ఉప్పుగుండూరులో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు బర్లీ పొగాకు కొనుగోలు నిలుపుదల చేయడంతో తమ పొగాకును ఏమి చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేసే సమయంలో తమ పేర్లు కూడా రాలేదని రైతుసంఘం ఆధ్వర్యంలో నాగులుప్పలపాడులో రాస్తారోకో చేసేందుకు సిద్ధమయ్యారు. వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఉప్పుగుండూరు వస్తున్నారని ఏవో తెలపడంతో రైతులంతా ఆయన దగ్గరికి వెళ్లారు. తమ పొగాకు ఎప్పుడు కొంటారని ప్రశ్నించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెం.740 ప్రకారం జిల్లాలో రైతులెవరూ నల్లబర్లీ పొగాకు సాగు చేయవద్దని తెలిపారు. తెల్లబర్లీ వేసుకునే రైతులు సంబంధిత కంపెనీల వద్ద నుంచి పూర్తిస్థాయి అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే సాగు చేయాలన్నారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా రబీలో మొక్కజొన్న, ▶ 2లో

యూరియా కోసం ఇక్కట్లు

- కొరత లేదంటున్న అధికారులు
- అధికారపార్టీ నేతల కనుసన్నల్లోనే ఎరువుల పంపిణీ

యూరియా కోసం క్యూలో ఉన్న రైతులు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న పంటల సాగుకు ప్రస్తుతం యూరియా అవసరం ఉంది. జిల్లాకు యూరియా సరఫరా ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 6,264 మెట్రిక్ టన్నులు, సెప్టెంబరులో 7,293 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. రైతులకు అత్య ధికంగా ఆగస్టు నుంచి యూరియా అవసరం ఏర్పడింది. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వర్షాలు కూడా విస్తారంగా పడటం, కొమ్మమూరు కాలువ ద్వారా సాగునీటి సరఫరా పెరగడంతో రైతులు వరి సాగు ముమ్మరం చేశారు. యూరి యా అవసరం కూడా పెరిగింది. యూరియా పంపిణీలో అధికార పార్టీ నేతల జోక్యం కారణంగా సమస్య ఏర్పడింది. పెద్ద రైతులు పాలకపక్ష నేతల అండతో భవిష్యత్ అవసరాల కోసం యూరియా నిల్వ చేసుకున్నారు. గ్రామాల్లో అధికారం అండలేని వారు, చిన్న, సన్నకారు రైతులు యూరియా అందక ఇక్కట్ల పాలవుతున్నారు. గ్రామాల్లో రైతులు మాత్రం తమకు యూరియా దొరకడం లేదని రైతు సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు.

జిల్లాలో ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 3,24,345 ఎకరాలు కాగా ఇప్పటి వరకు జిల్లాలో వివిధ పంటల సాగు సుమారు 2,30,952 ఎకరాల విస్తీర్ణంలో జరిగింది. జిల్లాలో వరి సాగు ఇప్పటి వరకు 2,09,013 ఎకరాల్లో జరగ్గా.. మొక్కజొన్న సాగు 4,518 ఎకరాల్లో జరిగింది. జిల్లాలో ఖరీఫ్‌లో వరిసాగు ముందుగా కృష్ణా పశ్చిమ డెల్టాలో జరుగుతుంది. కొమ్మమూరు కాలువ ద్వారా వచ్చే సాగునీటితో అత్యధికంగా వరిసాగు చేస్తారు. ఈ మేరకు ముందుగా జిల్లాలో రేపల్లె, బాపట్ల వ్యవసాయ డివిజన్ల పరిధిలో విస్తృతంగా వరి సాగు జరిగింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచే యూరియా కొరత ఉందన్న ప్రచారం రావడం, తెలంగాణాలో యూరియా కోసం ఆందోళనలు జరుగుతున్న క్రమంలో జూన్ నుంచి వచ్చిన యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలినట్లు తెలుస్తోంది. గత ఖరీఫ్ సీజన్లలో ఎప్పుడూ కూడా యూరియా సమస్య అనేది లేకపోవడంతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఈ విషయం గురించి పట్టించుకోలేదు. ఈ సీజన్‌లో కూడా ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో యూరియా సమస్య తలెత్తినట్లు భావిస్తున్నారు.

జిల్లాలో ఖరీఫ్ సాగు పంటల అవసరాల కోసం 21,609 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అంచనాలు ▶ 2లో

సిఎం చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ప్రకాశం, బాపట్ల కలెక్టర్లు, ఎస్పీలు

కీలక రంగాలన్నీ సంక్షోభంలోనే.!

3లో ▶

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలి

▶ 4లో

భార్యను కట్టేసి..చిత్రహింసలు..

- కలుజువ్వలపాడులో దారుణం

భార్య భాగ్యమ్మను కట్టేసి.. మోకాళ్లతో, బెల్టుతో కొడుతూ హింసిస్తున్న బాలాజీ

ప్రజాశక్తి-తర్లుపాడు

భార్య కట్టేసి..భర్త ఆమెను చిత్రహింసలు పెట్టిన ఘటన తర్లుపాడు మండలం, కలుజువ్వలపాడులో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన గురునాథం బాలాజీకి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కి చెందిన భాగ్యమ్మతో పదేళ్ల క్రితం వివాహమైంది. అప్పటినుంచి ఒక నాలుగు సంవత్సరాలు వారి దాంపత్య జీవితం సజావుగానే సాగింది. వీరికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆ తర్వాత మద్యానికి, వ్యసనాలకు బానిసైన బాలాజీ భార్యను తరచూ కొడుతూ హింసించేవాడు. నాలుగు సంవత్సరాల క్రితం మరొక అమ్మాయితో వివాహేతర సంబంధం పెట్టుకొని, ఆ అమ్మాయితో వెళ్లిపోయాడు. ఆ తర్వాత భార్య భాగ్యమ్మ ఎస్సీ కాలనీలోని ఒక ఇంటిని అద్దెకు తీసుకొని, కూలీ పనులు చేసుకుంటూ తన పిల్లల్ని పోషించుకుంటోంది. ఈ మధ్యకాలంలో గ్రామంలో పెట్టిన నూతన బేకరీలో పనికి చేరింది. భర్త బాలాజీ అప్పుడప్పుడూ గ్రామానికి వచ్చి భార్యను వేధిస్తుండేవాడు. ఆమెను అనుమానించేవాడు. ఈ క్రమంలో సోమవారం నాడు బాలాజీ కలుజువ్వలపాడుకి వచ్చాడు. అదే రోజు రాత్రి 8 గంటల సమయంలో బేకరీలో పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న భాగ్యమ్మను బాలాజీ, అతని అక్క రమణమ్మ కుమారుడు పూటుగా మద్యం తాగి, బలవంతంగా ▶ 2లో

యూరియా కోసం ఇక్కట్లు

(మొదటిపేజీ తరువాయి)

వేశారు. ఇప్పటివరకు మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లాకు 13,557 మెట్రిక్ టన్నుల యూరియా రాగా ప్రైవేట్ డీలర్ల వద్ద 7,567 మెట్రిక్ టన్నుల యూరియా ఉంది. ఇలా చూస్తే జిల్లాకు ఇప్పటికే 21,124 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు నెల ప్రథమార్ధంలో వచ్చిన యూరియా ప్రైవేట్ డీలర్ల వద్దకు చేరిపోయింది. ఆగస్టు నెల రెండవ వారం నుంచి రైతులు యూరియా కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా యూరియా పంపిణీ చేపట్టారు. కానీ గ్రామాల్లో అధికారపార్టీ నేతల కనుసన్నల్లో ఎరువుల పంపిణీ జరిగిన కారణంగా యూరియా పక్కదారి పట్టింది. యూరియా పంపిణీలో స్థానికంగా ఉన్న వ్యవసాయశాఖ అధికారుల పాత్ర లేకుండా పోయింది. చాలా చోట్ల స్థానిక నేతలు ఏకపక్షంగా యూరియాను తీసుకెళ్ళిపోయారు. రైతు సేవాకేంద్రాల వద్ద రైతులందరు యూరియా కోసం పోటీ పడటం, గొడవ జరగడం, యూరియా పంపిణి నిలిపివెయ్యడం, ఆ తరువాత సదరు యూరియాను అక్రమార్కులు అక్కడి నుంచి తరలించుకెళ్లడాలు జరిగాయి. అదే యూరియాను అత్యధిక ధరతో అమ్మకాలు జరిపారు. జిల్లాలో మార్క్‌ఫెడ్, సొసైటీల ద్వారా జరిగిన యూరియా పంపిణీ అధికారం అండ ఉన్న పెద్ద రైతుల వద్దకు చేరిపోయింది. ఆర్థిక స్తోమత ఉన్నవారు అధికారాన్ని అడ్డుపెట్టుకుని యూరియాను పొంది భవిష్యత్ అవసరాల కోసం నిల్వ చేసుకున్నారు. జిల్లాలోని రైతులకు ఎంత మేర యూరియా అవసరమో ఆ మేరకు మార్క్‌ఫెడ్, సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులోకి తెచ్చామని అధికారులు చెబుతున్నారు. కానీ గ్రామాల్లో రైతులు మాత్రం తమకు యూరియా దొరకడం లేదని రైతు సేవాకేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు.

జిల్లాకు నూతనంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వచ్చాక గడిచిన మూడు రోజులుగా ఆయన ఆదేశాల మేరకు అధికారులు రైతు సేవా కేంద్రాల వారీగా సాగు విస్తీర్ణం, యూరియా అవసరం, ప్రస్తుత నిల్వల వివరాలను సేకరించి, ఈ-పంట, భూ రికార్డులు, రైతుల ఆధార్ కార్డు ఆధారంగా యూరియా పంపిణీ జరపాలని నిర్దేశించారు. ఈ మేరకు రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నారు.

పొగాకు కొంటారా.? లేదా.?

(మొదటిపేజీ తరువాయి)

జొన్న, శనగ, మినుము పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. పొగాకు రైతుల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం కొనుగోలు చేపట్టిందన్నారు. ఈ పాటికే కొంతమంది రైతుల వద్ద కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే 500 మెట్రిక్ టన్నులు పొగాకు కొనుగోలుకు అనుమతి కావాలని ఉన్నతాధికారులను అడిగినట్లు తెలిపారు. దీంతో అప్పటి కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రభుత్వానికి 500 మెట్రిక్ టన్నులు కొనుగోలుకు అనుమతి ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో కొత్త కలెక్టర్ వచ్చారని, తిరిగి బర్లీ పొగాకు రైతుల సమస్యను ఆయన వివరించి.. అనుమతులు కోరతామన్నారు. వారం రోజుల్లో ఒక స్పష్టత వస్తుందని భావిస్తున్నామని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. దీంతో రైతులు శాంతించారు ఈ కార్యక్రమంలో ఒంగోలు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్‌బాబు, మండల వ్యవసాయ అధికారి పి.వెంకట్రావు, రైతుసంఘం మండల అధ్యక్షులు టి.శ్రీకాంత్, జి.బసవపున్నయ్య, వివిధ గ్రామాల బర్లీ పొగాకు రైతులు, వ్యవసాయ సహాయకురాలు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

భార్యను కట్టేసి..చిత్రహింసలు

(మొదటిపేజీ తరువాయి)

ద్విచక్ర వాహనం మధ్యలో కూర్చోబెట్టి.. గ్రామ శివారు పొలాల్లోకి లాక్కెళ్ళారు. అప్పటికే అక్కడే ఉన్న తన అక్క రమణమ్మతో కలిసి భాగ్యమ్మను కట్టేసి సుమారు మూడు గంటల పాటు బెల్ట్‌తో కొడుతూ.. చిత్రహింసలు పెట్టారు. స్థానికులు కొందరు దీనిని వీడియో తీసి.. సోషల్‌మీడియాలో పెట్టగా.. అది వైరల్ అయ్యింది. కొందరు గ్రామస్తులు 100 సమాచారం అందించడం, సోషల్ మీడియాలో వీడియో రావడంతో పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. అప్పటికే నిందితులు పరారయ్యారు. పోలీసులు బాధితురాలిని హాస్పిటల్‌కు తరలించారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు రేపల్లె

OS.No.338/2022

బిట్వీన్:
కొలగాని @ దుండి వెంకటరత్నం ...వాది
అండ్
1.దుండి అంజిరెడ్డి
2.దుండి కోటిరెడ్డి ....ప్రతివాదులు

To

D1) దుండి అంజిరెడ్డి, తండ్రి లేటు నాగిరెడ్డి హిందూ, వ్యవసాయము, వయస్సు 38 సం, డోర్ నెం.3-133, పొన్నపల్లి విలేజి, చెరుకుపల్లి మండలం, బాపట్ల జిల్లా,
D2) దుండి కోటిరెడ్డి, తండ్రి లేటు నాగిరెడ్డి హిందూ, వ్యవసాయము, వయస్సు 35 సం., డోర్ నెం.3-133, పొన్నపల్లి విలేజి, చెరుకుపల్లి మండలం, బాపట్ల జిల్లా,

పై తెలిపిన దావా నెంబరు లో వాది అయిన కొలగాని @ దుండి వెంకటరత్నం, భర్త కొలగాని జగదీప్ అనువారు, మీ పై ఓ.ఎస్.నెం. 338/2022 దావాను దావాఆస్థికి యజమానురాలుగా ప్రకటించమని పై కోర్టు వారి యందు దాఖలు చేసి ఉన్నారు. శ్రీ కోర్టు వారు ప్రతివాదులు అయిన మీకు పలుమార్లు సమన్లు పంపించినను సదరు కోర్టు వారి సమన్లు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయవలసినదిగా ఆదేశించివున్నారు. కావున మీరు ది.26-09-2025 న ఉదయం 10:30 నిమిషములకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ, లేదా ప్లీడర్ గారి ద్వారా కానీ హాజరు అయ్యి మీ యొక్క అభ్యంతరములను తెలియజేయవలసినదిగా కోరటమైనది. లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగ తెలియచేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేది: 26-09-2025

ఇట్లు
తలకాయల విజయకుమార్
వాది తరుపు అడ్వకేటు
రేపల్లె, బాపట్ల జిల్లా.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

FDP No : 1/2025
IN
OS No : 389/2006

పల్లపోలు భాగ్యలక్ష్మి ఇతరులు ... పిటిషనర్
వర్సెస్
పల్లపోలు నాగేశ్వరమ్మ మరియు 8మంది ఇతరులు ... రెస్పాండెంట్స్

To

R2) పల్లపోలు నాగేశ్వరరావు
S/o లేటు నరసింహస్వామి
R/O మంగలి పాలెం, ఒంగోలు ,ప్రకాశం జిల్లా.
R5) అమృత రియల్ ఎస్టేట్
రిప్రజెండెడ్ బై బోయపాటి రామ్ మురళీధర్ రావు,
MIG:398, HB కాలనీ, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల దావాలో వాది (పిటీషనరు) ఎన్నిసార్లు మీకు నోటిసులు పంపినప్పటికీ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు పత్రికా ప్రకటనకు ఆర్డర్ వేసి యున్నారు తేది 08-10-2025న ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 08-10-2025
ఒంగోలు
తేది : 16-09-2025

ఇట్లు
కోలా శివప్రసాద్
అడ్వకేట్, ఒంగోలు
ప్రకాశం జిల్లా

CPC ఆర్డర్ 21 రూల్ 22 నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 222/2024
IN
OS No : 12/2019

పెంట్యాల మధుసూదనరావు ....D.H.R
వర్సెస్
కందిమళ్ళ రామాంజనేయులు ....JDR

To

కందిమళ్ళ రామాంజనేయులు
తండ్రి నారాయణస్వామి,
డోర్ నెంబర్ : 34-62-101,
తాలూకా పోలీస్ స్టేషన్ దగ్గర,
సుజాతనగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

ఈ EP లోని డి.హెచ్.ఆర్, EP షెడ్యూలు ఆస్తిని జప్తు చేయించి వేలం వేయుట ద్వారా EP బాకిని వసూలు చేయటకు గాను EP దాఖలు చేయగా దీనిపై ముందుగా ఆర్డరు 21రూల్ 22 CPC ప్రకారం నోటీసు జారీ కానందున మీరు తేది 26-09-2025న ఉదయం గం10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనుటకు వాయిదా వేసియున్నారుతేది:26-09-2025న హాజరై ఆక్షేపణలు తెలియచేయనియడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 16-09-2025

ఇట్లు
మొలకలపల్లి అజయ్ బాబు
గుంటూరు రామమూర్తి
డి.హెచ్.ఆర్ తరపున అడ్వకేట్స్
రాజా పానగల్ రోడ్డు, ఒంగోలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA No: 768/2020
IN
OS No : 556/2020

Between
కేసన బాలకృష్ణ గౌడ్ .... వాది /పిటిషనర్
వర్సెస్
కొనిణిదేన అంజమ్మ మరియు ఇతరులు
.... ప్రతివాది/రెస్పాండెంట్

To

కొనిణిదేన సుబ్బులు
భర్త లేటు వెంకటేశ్వర్లు
నివాసం: తెల్లబాడు గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో వాది మీపై మీ కుమారుడు లేటు కొణిదేన రామస్వామి చేసిన బాకీ వసూలు కొరకు మీపై దావా వేసి యున్నారు ఆ దావాలో మీరు 4వ ప్రతివాది అయియున్నారు అదేవిధంగా IA No : 768/2020 అటాచ్ మెంట్ జడ్జిమెంట్ కొరకు వేసి ఉన్నారు ఆపిటిషన్‌లో మీరు 4 వ రెస్పాండెంట్ అయి ఉన్నారు దావా మరియు పిటిషన్ నోటీసులు మీకు ఎన్నిసార్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా కోర్టు వారు మీకు నోటీసు జారి చేయమని ఆర్డర్ వేసియున్నారు కావున మీరు తేది:08-10-2025న ఉదయం గం 10.30 నిమిషాలకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనగలరు లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 16-09-2025

ఇట్లు
నాగిశెట్టి మోహన్ దాస్
మామిడాల మనోహర్
అడ్వకేట్స్, ఒంగోలు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No : 36/2024
in
O.S.No : 187/2018

బిట్వీన్ :-
చక్క మాలతి .....DHR
వర్సెస్
గడ్డం నళిని ....JDR

పైనెంబరు E.P No :36/2024 లో JDR అయిన గడ్డం నళిని అను వారు షెడ్యూలు దాఖలా ఆస్థిపై ప్రోనోటు బాకీ కట్టనందున O.S.No : 187/2018 డిక్రీ దాఖల బాకీ వసూలు నిమిత్తం E.P. దాఖలు చేయగ, షెడ్యూలు స్థిరాస్థి పై శ్రీ కోర్టు వారు ది.06-10-2025న ఉదయం10-30 ని.లకు వేలం పాట నిర్వహించెదరు. కావున వేలం పాటలో పాల్గొనదలిచినవారు సదరు తేదిన అనగాది.06-10-2025 తేదీన పైకోర్టులో హాజరయి వేలం పాటలో పాల్గొనిపాట పాడుకొనవచ్చును. సదరు ఆస్థిపై ఎటువంటి అన్యాక్రాంతములు లేవు.

షెడ్యూలు :-

ఇంకొల్లు సబ్ డిస్ట్రిక్ట్, ఇంకొల్లు మండలము, పావులూరు గ్రామము, పస్తుత బాపట్ల జిల్లా, పాత ప్రకాశం జిల్లా, సర్వే నెంబరు.131-1A2B, విస్తీర్ణం య.0.73 సెంట్లు,గా గల వ్యవసాయ భూమి, ఈ క్రింద కనపరచిన
హద్దుల మధ్య :
తూర్పు : గడ్డం నాగేంద్రం కి చెందిన భూమి
దక్షిణం : రోడ్
పడమర :చిలుకూరి లక్ష్మణరావు కి చెందిన భూమి
ఉత్తరము : బాచిన నాగేంద్రమ్మ కి చెందిన భూమి
DHR విలువ :రూ.5,00,000/-
అమీనా విలువ : రూ.10,95,000/-
వేలము తేదీ: 06-10-2025,
తదుపరి విచారణ తేది : 13-10-2025

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

పర్చూరు,
తేదీ :17-09-2025

ఇట్లు
యమ్. రవీంద్రనాథ్ రెడ్డి
సెల్:- 9866204162
పూరిమిట్ల జాన్‌బాబు
తులసి రాజేష్
DHR తరపు న్యాయవాదులు- పర్చూరు

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 218/2024
in
OS No : 2/2023.

Between:-
అల్లంనేని లక్ష్మీ సుజాత ..... పిటీషనరు
మరియు
గోరంట్ల సుబ్బారావు (died) వగైరాలు
...రెస్పాండెంటు

To

R5) కరి అరుణ W/o వీరాంజనేయులు
మిట్టపాలెం, రామ మందిరం వద్ద, ఇంకొల్లు
బాపట్ల జిల్లా

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.23-09-2025న ఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ. పైకోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమునందు పిటీషను విచారించి తీర్మానించబడును

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది : 23-09-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

నోటీసు

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు

EP No : 111/2022
ఇన్
OS No : 334/2007

పొట్నూరి గోవిందరాజులు .... డి.హెచ్.ఆర్
మరియు
స్టేట్ రిప్రజెండెడ్ బై ఇట్స్ జిల్లా కలెక్టర్
ప్రకాశం జిల్లా ఒంగోలు మరియు ఇతరులు ..JDRs

To

JDR5 కు వ్యతిరేకంగా పబ్లిక్ నోటీసు

పొట్నూరి సూరిబాబు తండ్రి రామారావు వ్యాపారం 45 సంవత్సరాలు హిందూ సంజీవ్ గాంధీ కాలనీ నివాసం సి.ఎస్.ఆర్.శర్మ కాలేజ్ వద్ద ఒంగోలు

ఎన్ని మార్లు మీకు కోర్టు ద్వారా నోటీసులు పై విషయంలో పంపినను మీరు తీసుకొనుటకు నిరాకరించుచుండగా శ్రీకోర్టు వారిఉత్తర్వుల ప్రకారం ఈపబ్లికేషను నోటీసు మీ గురించి వేయడ మైనది. పైవిషయంలో మీరు చేసిన డిహెచ్ఆర్ స్థల ఆక్రమణను తొలగించి ఆస్థలమును తనకు ఇప్పించవలసిందిగాపైకేసు కోర్టులో వేయడమైనది. కావున వాయిదా తేది:23-09-2025న అయియున్నది ఆరోజు ఉదయం గం 10:30 నిమిషాల కు మీరు స్వయంగా గాని లేదా లాయరు గారి ద్వారా గాని శ్రీకోర్టువారియందు హాజరై సంజాయిషి చెప్పుకొనని యెడల పైవిషయమును శ్రీకోర్టువారు మీపరోక్షమున తీర్మానించెదరని తెలియజేయడమైనది

ఒంగోలు
తేది : 16-09-2025

ఇట్లు
రాజారామ్.ఎమ్
ఎమ్.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ : 9440183051

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT: BAPATLA.

O.S.NO :32/2024.

Between:
Tatavarthi Renuka,W/o, Subramanya Gupta. Hindu, age 42 years,R/o, Door no:12-3-31, Seelam vari veedhi, Bapatla Town, and District ....Plaintiff..
(VS)
D1). Burle Soma Sekhar, S/o. Late, Venkates warlu, Hindu, age 50 years, R/o. Door no: 10-3-94, Government Hospital Road, Bapatla Town-522101, Bapatla District.
D2). Bachu Anuradha, W/o Seshagiri Rao, Hindu, age 46 years, R/o, Door no: 17-1-18, Street no: 910, Near Sivalayam, PKA Milk Centre Area, Old Ponnur,Guntur District. ... Defendants.

పై నెంబరు దావాలో వాది తనకు రావలసిన తాకట్టు తాలూకు బాకీ కోసం ఈ దావా దాఖలు చేసి యున్నారు. ఈ నెంబరు దావాలో 1వ ప్రతివాది గారికి దావాలో నోటీసు నిమిత్తం ది. 6-10-2025 శ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం. 10-30 గంటలకు శ్రీ కోర్టు వారి యెదుట స్వయముగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీయొక్క ఆక్షేపణలు తెలుపు కోవలెను. లేని యెడల మిమల్ని Expartee చేసి పరోక్షముగ తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:6-10-2025.

వాది తరపు న్యాయవాదులు.
I. BALA KRISHNA,
U .SRINIVASA RAO,
ADVOCATES, BAPATLA.
Cell NO: 86390 81383.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 219/2024
in
OS No : 2/2023

Between:-
అల్లంనేని లక్ష్మీ సుజాత .... పిటీషనరు
మరియు
గోరంట్ల సుబ్బారావు (died) వగైరాలు
....రెస్పాండెంటు

To

R5)
కరి అరుణ W/o వీరాంజనేయులు మిట్టపాలెం, రామ మందిరం వద్ద, ఇంకొల్లు, బాపట్ల జిల్లా

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది :23-09-2025న ఉ.10-30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షము నందు పిటీషను విచారించి తీర్మానించబడును

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేదీ : 23-09-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీ రమణి
న్యాయవాదులు, పర్చూరు.

గౌస్‌బాషాను సన్మానిస్తున్న నాయకులు

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా శింగరాయకొండకు చెందిన ఎస్‌కె.గౌస్‌బాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలులోని కర్నూలు రోడ్‌నున్న అభిరామ్ హోటల్‌లో యూనియన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్ర బాడీ బిల్డర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఐబిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు, సౌత్ ఇండియా ఇసి మెంబర్ కటారి రవి, కష్ణాజిల్లా సెక్రెటరీ అశోక్ కుమార్ కడప జిల్లా సెక్రెటరీ మసూద్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నీరుకొండ సింగయ్య, వైస్‌చైర్మన్‌గా అజంతా హోటల్ హరి, జిల్లా అధ్యక్షుడిగా ఎస్‌కె. గౌస్‌బాషా, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్‌కె. రియాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ అలీ, జిల్లా కమిటీ మెంబర్లుగా పట్రాన్, కె.మురళి, పద్మనాభరెడ్డి, వేణు, రాజేష్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా హరికష్ణ, జాయింట్ సెక్రెటరీగా వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జుబేర్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్‌కె. గౌస్‌బాషాను గజమాలతో సత్కరించారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి పొందూరు గ్రామానికి చెందిన రైతులు 1040 బేళ్లను అమ్మకాని తెచ్చారు. అందులో 891 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 149 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ. 331, అత్యల్ప ధర రూ. 110, సరాసరి ధర రూ.224.13 పైసలు పలికింది.

కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి క్లస్టర్ పరిధిలోని గుర్రప్పడియా, కె.అగ్రహారం మూగచింతల, నెన్నూరుపాడు చతుకుపాడు గ్రామాలకు చెందిన రైతులు 1174 బేళ్లను అమ్మకానికి తెచ్చారు.అందులో 838 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 336 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ. 331,కనిష్ట ధర రూ.109 సరాసరి ధర రూ.228.52 పైసలు పలికింది.

ఘనంగా ఓజోన్ దినోత్సవం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులకు ఓజోన్ పొర ప్రాధాన్యత గురించి వివరించారు. భూమికి రక్షణగా పనిచేసే ఓజోన్ పొరను కాపాడుకోవాలంటే కాలుష్య రహిత పదార్థాల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఎకో క్లబ్, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఒడి డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ పివి.హేమలత, డాక్టర్ కె.ప్రతాప్, డాక్టర్ ఇ.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో అప్రెంటిషిప్ కోసం ఐటిఐ ఉత్తీర్ణులైన చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన అభ్యర్థులు అక్టోబర్ 4లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆర్‌టిసి యాజమాన్యం మంగళవారం ఓ ప్రకటలో తెలిపింది. చిత్తూరు జిల్లాలో 48, తిరుపతి జిల్లాలో 88, నెల్లూరు జిల్లాలో 91, ప్రకాశం జిల్లాలో 54 డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఎలక్ట్రిషియన్, వెల్డర్, మెషినిస్ట్, సివిల్ ట్రేడ్‌లో అప్రెంటిస్ ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ముందుగా ఆర్‌టిసి అప్రెంటికెషిప్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు అనంతరం తమ జిల్లాను ఎంచుకుని పోర్టల్ ద్వారానే అప్లై చేయాలని సూచించారు.

యూరియా కోసం ఆందోళన వద్దు

వ్యవసాయ శాఖ సంచాలకులు ఈతముక్కల నిర్మల కుమారి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలో యూరియా కొరత లేదని, రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ సంచాలకులు ఈతముక్కల నిర్మల కుమారి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బింగినపల్లి, పాత శింగరాయకొండ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మల కుమారి మాట్లాడుతూ యూరియా వినియోగం గురించి రైతులకు వివరించారు. ఎఒ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ వరి రకాల ఎంపిక, వాటి సాగు. యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. బ్లాకు బర్లీ పొగాకు సాగు చేయవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నజ్మ షమీల బేగం, గ్రామ వ్యవసాయ సహాయకులు సత్యసాయి, శారద పాల్గొన్నారు.

కొండపి : పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని ఎఒ మాల్యాద్రి తెలిపారు. మండల పరిధిలోనికొండపి, అనకర్లపూడి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి పి.కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు జి.రమ్య, ఆయా రైతులు పాల్గొన్నారు.

పొన్నలూరు : మండల పరిధిలోని చెరుకూరు, మండలమురి వారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాము మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ నమోదు చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, పాలొ్గ్గన్నారు.

టంగుటూరు : టంగుటూరు మండలంలో ఎరువుల కొరత లేదని, యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎఒ యుగంధరరెడ్డి తెలిపారు. నల్ల బర్లీ పొగాకు సాగును నిషేధించినట్లు తెలిపారు. మండల పరిధిలోని ఎం. నిడమాలూరు, పొందూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ డి.యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు సీజనులో శనగ పంట సాగులో తీసుకోవాల్సిన చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగేశ్వర రావు, వ్యవసాయ విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు భరత్, భాస్కర్ పాల్గొన్నారు.

జరుగుమల్లి : మండల రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా 66 మెట్రిక్ టన్నులు, 20:20 :0:13 ఎరువు36 మెట్రిక్ టన్నులు, డిఎపి 22 మెట్రిక్ టన్నులు అందజేసినట్లు జరుగుమల్లి ఎఒ కాశీవిశ్వనాద్ తెలిపారు. నర్సింగోలు, రామచంద్రపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ యూరియా ఎక్కువ వినియోగించడం వల్ల పంటలకు, కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు , వ్యవసాయ సహాయకులు హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

18,19 తేదీల్లో ఆటల పోటీలు

ప్రజాశక్తి- చీమకుర్తి

మండలంలో ఈనెల 18, 19 తేదీల్లో ఎస్‌జిఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ నరసింహారావు, ఎస్‌జి ఎఫ్ మండల కన్వీనర్ డి స్వరూపవాణి తెలిపారు. 18న స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్‌లో అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలబాలికలకు వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో,బ్యాడ్మింటన్,చెస్‌పోటీలు పోటీలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. 19న బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్‌లో అథ్లెటిక్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు నరసింహారావు, శివాజీ, ఎస్‌జిఎఫ కన్వీనర్ స్వరూప వాణి, చీమకుర్తి క్లస్టర్ చైర్మన్ కుమార్, ఆర్‌ఎల్‌పురం క్లస్టర్ చైర్మన్ పద్మావతి, గోనుగుంట క్లస్టర్ చైర్మన్ బండి శ్రీనివాసరావు, బండ్లమూడి క్లస్టర్ చైర్మన్ భాస్కర శాస్త్రి, పల్లామల్లి క్లస్టర్ చైర్మన్ సాయి పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీలపై లెక్కలు : ఏపీడీ

ప్రజాశక్తి-కొండపి : స్వయం సహాయక సంఘ సభ్యుల ఆర్థిక లావాదేవీలు, నిల్వలు ఇక నుంచి ఎప్పటికప్పుడు పక్కగా లెక్క తేల్చనున్నట్లు డిఆర్‌డిఎ ఏపీడీ లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి గోపీనాథ్ అధ్యక్షతన గ్రామ సంఘ సహాయకులకు సమీక్ష మరియు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సిసిలు మల్లికార్జున, కష్ణారెడ్డి సిహెచ్. గోవిందమ్మ, కె.రామాంజనేయులు, కె.రమణమ్మ, జి.కోటేశ్వరి, గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు

పొగాకు పరిమితంగా సాగు చేయాలి

బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్

ప్రజాశక్తి-మద్దిపాడు

రైతులు పొగాకును పరిమితంగా సాగు చేయాలని బోర్డు చైర్మన్ చిడిపోతే యశ్వంత్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియాకు పోటీగా జింబాబ్వే, బ్రెజిల్, టాబ్జానియా, ఆఫ్రికన్ దేశాలలో పొగాఆకు అత్యధికంగా పండిస్తున్నారని తెలిపారు. అందువల్ల మన రైతులందరూ పొగాకు బోర్డు సూచించిన విధంగా పొగాకు నర్సరీలలోనే నారుకొని రసీదు పొందాలని సూచించారు. పరిమితంగా పొగాకు సాగు చేసి నాణ్యమైన పొగాకు పండిస్తేనే అంతర్జాతీయ మార్కెట్లో మనము పొగాకు అమ్ముకోగలమని తెలిపారు. గత సీజన్ లో అధికంగా పండించిన పొగాకుపై 10 శాతం, పొగాకు ఫ్రీగా 20 శాతం, పొగాకుకు 2 శాతం అలాగే అంతకుమించిన పరిమాణంపై 3 శాతం క్వింటాకు వంద రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అనుమతి

వేలం కేంద్రంలో పరిశీలిస్తున్న యశ్వంత్ కుమార్

తీసుకువచ్చిన రైతు నాయకులు అబ్బూరి శేషగిరిరావు, నారిపెద్ది వరహాల చౌదరి, వెంకయ్య చౌదరి, సుబ్బారెడ్డి, అన్నాబత్తిన శ్రీనివాసరావు, బోడపాటి శ్రీనివాసరావు, కనపర్తి ఆంజనేయులును చైర్మన్ అభినందించారు. అనంతరం వేలం జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వాహణాధికారి కోవి రామకష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ హర్ష, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు టికాలు వేస్తున్న అధికారులు

పశువులకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

పశువులకు సీజన్ వ్యాధులు సోకకుండా విధిగా టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ డీడీ డాక్టర్ జగత్ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని పాత శింగరాయకొండ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మంగళవారం వేశారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ వ్యాధులనుంచి పశువులను రక్షించుకోవాలంటే అన్ని రకాల టీకాలు చేయించాలన్నారు. జీవాలకు కూడా టీకాలు తప్పనిసరిగా చేయించుకోవాలని గొర్రెల కాపరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రవికుమార్, స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ నగల్ల హజరత్, పశుసంవర్ధక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు : జరుగుమల్లి పశువైద్యశాల వద్ద మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ పశువులకు గాలి కుంటు వ్యాధి సోకితే జ్వరం, నీరసం, నోటి నుంచి తీగల మాదిరిగా చొంగ, కాలి గిట్టల మధ్య, పుండ్లు, చూడు పశువులు ఈసుకు పోవడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటరావు, సుబ్బారావు, రవి, శ్రీను, మేఘన, వనజ, ప్రసన్న పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

జిల్లాలో డిగ్రీ నుంచి పీజీ వరకూ వివిధ రకాల కోర్సులు టెక్నికల్, నాన్ టెక్నికల్ చదువుతున్న ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, ఇబిసి విద్యార్థులు ఉపకార వేతనాల కోసం ఈనెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మా నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ నుంచి పీజీ వరకూ చదువుతున్న ఎస్‌సి,ఎస్‌టి, బీసీ, ఈ బీసీ, మైనారిటీ విద్యార్థులు టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులు చదువుతున్న వారందరూ తమ కళాశాల జ్ఞానభూమి వెబ్‌సైట్ లాగిన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ అనంతరం స్థానిక సచివాలయంలో 6 స్టెప్స్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులందరూ గడువులోపు దరఖాస్తులు సమర్పించి, వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తిచేసి ఉపకారవేతనాన్ని కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

19న జాబ్‌మేళా

పజాశక్తి - ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల19న మార్కాపురం ప్రభుత్వ జడ్‌పి బాలిక హైస్కూల్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కె.రమాదేవి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేళాలో దేశవ్యాప్తంగా పేరుపొందిన పది కంపెనీలు పాల్గొని మొత్తం 555 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 8 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతి,యువకులు జాబ్‌మేళాలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. జాబ్‌మేళాలకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సదిన్వియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పంగులూరు

జగనన్న కాలనీలో సమస్యలు పరిష్కరించి ఇబ్బందులు తీర్చాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని బైటమంజులూరు జగనన్న కాలనీ వాసులు పంచాయితీ సెక్రెటరీ రాజేష్‌కు వినతి పత్రం మంగళవారం అందించారు. కాలనీ నిర్మాణం జరిగి మూడేళ్ళు అవుతున్న రోడ్లు వేయలేదని, అందువల్ల తాము చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. ఏదైనా వాహనాలు వెళ్లాలన్నా, నడవాలన్నా ఇబ్బందిగా ఉందని తెలిపారు. సైడ్ కాలవలు నిర్మించక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. వర్షం కురిస్తే నీళ్ళ ఇళ్ళ ముందే ఉంటున్నాయని తెలిపారు. నీళ్లు మురిగిపోయి దోమలతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. వీధిలైట్లు వెలగడం లేదని తెలిపారు. రాత్రిపూట కాలనీలో తిరగాలంటే విష సర్పాలతో భయపడాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పూసపాటి సుబ్బరాజు, సరికొండ రామచంద్ర రాజు, సరికొండ లక్ష్మణ్ రాజు, కాలనీవాసులు సరికొండ అంజమ్మ, సరికొండ సామ్రాజ్యం, ప్రతిఘటం శివరాజు, సరికొండ రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

కార్మికుల వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి - వేమూరు

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని జంపనిలో శాసన సభ్యులు నక్కా ఆనంద బాబుకు సిఐటియు అధ్యర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అగస్టీన్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా రూ.21వేలు వేతనం చెల్లించాలని కోరారు. గ్రీన్ అంబాసిడర్లకు పంచాయతీ కమిషనర్ జూన్ 20న ఇచ్చిన ఆదేశాల ప్రకారం అక్యూపేషన్ హెల్త్ అలవేన్స్ రు.4వేలు కలిపి వేతనం రూ.10వేలు ఇప్పించాలని కోరారు. గ్రామాల్లో పంచాయతీ కార్మికులు, పట్టణాల్లో మున్సిపల్ కార్మికులు చేసే పనిలో తేడా లేదని, వేతనాల్లో తేడా సరి కాదని అన్నారు. భీమా రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. జి పుల్లారావు, ఇ రాంబాబు, సిహెచ్ ఆనోకు, ఎం సుబ్బయ్య పాల్గొన్నారు.

స్కూల్లో ప్రదర్శనగా విద్యార్థులు

ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఓజోన్ పొర పరిరక్షణ మన అందరి బాధ్యతని ఇడుపులపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడపర్తి పేరిరెడ్డి అన్నారు. మండలంలోని ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల్లో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ విద్యార్థులతో పాటు ప్రజలు, ఉద్యోగులు, అందరి బాధ్యత అన్నారు. మొక్కలు పెంచి పర్యావరణం పరిరక్షించుకోవాలని అన్నారు. ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఓజోన్ పొర మానవ హారం ప్రదర్శన చేశారు.

వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలి

- పిపిపి రద్దు కోరుతూ ప్రజా పోరాటం
- వైద్య రంగం ప్రభుత్వమే నిర్వహించాలి
- బాపట్లలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలని, కళాశాల నిర్మాణం, నిర్వహణ ప్రైవేటు పద్ధతిన చేపట్టడం తగదని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో వామపక్ష పార్టీలు, దళిత, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో మంగళవారం నిర్వహించారు. వైద్య కళాశాల సాధన కోసం ప్రజలు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు రాజకీయాలకు అతీతంగా జరిగే పోరాటంలో కలిసి రావాలని కోరారు. పీపీపీ పద్దతిలో వైద్య కళాశాల నిర్మించాలనుకునే నిర్ణయం విరమించుకోవాలని కోరారు. గత ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన వైద్య కళాశాలలను పీపీపీ పద్ధతిన ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 2021లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ మంజూరు చేసి ఇంకా పూర్తి కాని 10 వైద్య కళాశాలలో బాపట్ల ఒకటి అన్నారు. గత ప్రభుత్వంలో కళాశాలకు అవసరమైన 60 ఎకరాల స్థలం సేకరించారని, రూ 750కోట్ల అంచనాతో నిర్మాణం కోసం మెగా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రైయివేటు లిమిటెడ్ కంపెనీ టెండర్ దక్కించుకుందని అన్నారు. గత ప్రభుత్వంలో కేవలం 5శాతం మాత్రమే నిర్మాణ దశలోనే పనులు నిలిచిపోయని అన్నారు. గత ప్రభుత్వం మెడికల్ కళాశాలను పూర్తి చేయటంలో విఫలమైందని తెలిపారు. 2024 ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైద్య కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయింపులో విఫలమైందని అన్నారు. గత ప్రభుత్వం ఒప్పందం ప్రకారం ఆర్ఐడిఎఫ్ నిధుల ద్వారా నిర్మాణం పూర్తి చేసే ప్రక్రియ చేపట్టవలసిన కూటమి ప్రభుత్వం టెండర్ గడువుకు ముందే రద్దు చేయడం, పిపిపి పద్ధతిలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలనుకోవడం వంటి ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించి, నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్ కోరారు. పిపిపి పద్ధతి వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని, ప్రవేటు వ్యక్తుల వ్యాపా రానికి ప్రజలు బలవుతారని బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు గుదే రాజారావు అన్నారు. ప్రజల్ని దోచుకోవడానికే పిపిపి పద్ధతి తెచ్చారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ అన్నారు. గుంటూరు తరహాలో బాపట్ల వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించే విధంగా కృషి చేయా లని సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాస రావు కోరారు. బాపట్ల ప్రాంత ప్రజలకు సామాజిక న్యా యం జరగాలంటే వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించా లని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు కొచ్చర్ల వినయ్ రాజు అన్నారు. మెడికల్ కళాశాలల నిర్మాణాలపై రాష్ట్రంలో చంద్రబాబు కేంద్రంలోని మోడీ విధానాలను అనుసరిస్తు న్నారని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండయ్య అన్నారు. సమావేశంలో ఆర్ చంద్రశేఖర్, సిహెచ్ వెంకటే శ్వరరావు, విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్ చంద్రశేఖర్, కర్లపాలెం రవి కిరణ్, సమాజ్వాది పార్టీ నాయకులు మోర్ల చిన వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు శరత్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ మణిలాల్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జెండా ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య

ప్రజాశక్తి - రేపల్లె

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎపిఎస్ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య కోరారు. ఫెడరేషన్ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ పతాకాన్ని స్థానిక బస్టాండ్ సెంటర్లో మంగళవారం ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. గత ప్రభుత్వం విలీన సమస్యలు పరిష్కరించ లేదని అన్నారు. ఈ ప్రభుత్వమైనా పట్టించుకోవాలని కోరారు. రిటైర్డు ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు, ఆర్టీసీ ఆసుపత్రుల్లో మందులు ఇవ్వాలని అన్నారు. 11వ పీఆర్సీ బకాయిలు, ఐఆర్ ప్రకటించి 12వ పీఆర్సీ కమిషన్ నియమించాలని డిమాండ్ చేశారు. పాత పింఛన్, పాత వైద్య విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఎస్ఆర్‌బిఎస్ పథకం పునరుద్ధరించాలని కోరారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తే 46వేల మంది ఆర్టీసీ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారని అన్నారు. విజయవాడలో 23న పిఆర్సి, ఐఆర్, 4డిఎలు అమలు కోరుతూ జరిగే ధర్నాకు ఆర్టీసీ ఉద్యోగులు కదలి రావాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, కుమార్, డిపో అధ్యక్షులు ఎస్ సురేష్, కార్యదర్శి ఎస్‌వి సాగర్, కిషోర్, బాపట్ల డిపో కార్యదర్శి యోగానంద్, రావి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అద్దంకి : స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిపో ఆవరణలో ఎస్‌డబ్ల్యుఎఫ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ డివి కృష్ణారెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 1979 సెప్టెంబర్ 16న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి డిఎవి సుబ్బారావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాసరావు, శంషావలి, కామేశ్వరరావు, యేసు, రత్నకుమార్, శేఖర్ పాల్గొన్నారు.

చీరాల : ఎపిఎస్ఆర్టీసీని రక్షించాల్సిన అవసరం అత్యవసరమైందని, అందుకు యూనియన్లకు అతీతంగా కార్మికులందరూ ఐక్యంగా ముందుకు రావాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు బి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాలయం వద్ద డిపో అధ్యక్షులు కెబికె రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం డిపో ఆవరణలో జరిగిన సభలో నాయకులుమాట్లాడారు. సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం వసంతరావు, తులసిరావు, రాంబాబు, రామ్మోహనరావు, వెంకటేశ్వ ర్లు, కోటేశ్వరరావు, భాష, భాస్కర రావు, పి కొండయ్య, డి నారపరెడ్డి పాల్గొన్నారు.

అద్దంకిలో ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి

చీరాలలో నినాదాలు చేస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

విద్యార్థి సస్పెన్షన్‌పై విచారణ చేయాలి

ప్రజాశక్తి - రేపల్లె

ఎబిఆర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థిని సస్పెండ్ చేయటంతో మనోవేదనతో ఆత్మహత్య ఘటనపై ఎస్ఎఫ్ఐ నాయకులు కాలేజీ ఎదుట ధర్నా నిర్వహించారు. తరగతులుకు రానివ్వకుండా వేధింపులకు పాల్పడుతున్నారని, కాలేజ్ ఆవరణంలో పురుగులు మందుతో ఆత్మహత్య ప్రయత్నం చేసిన విద్యార్థికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం తరగతులు బహిష్కరించి కాలేజ్ ప్రిన్సిపల్ ఆఫీస్ ముందు బైటాయంచి నిరన తెలిపారు. ప్రిన్సిపల్ రవిచంద్ర కుమార్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా సమాచారం అందించి, వైస్ ప్రిన్సిపల్‌కు వినతి పత్రం అందజేశారు. ఆందోళనతో స్పందించిన వైస్ ప్రిన్సిపల్ తిరిగి ఆ విద్యార్థికి అడ్మిషన్ ఇస్తామని, గెస్ట్ ఫ్యాకల్టీ నారాయణ విషయం ప్రిన్సిపాల్ అందుబాటులోకి వచ్చిన తర్వాత నిర్ణయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి వై నవీన్, కార్యదర్శి ఎం సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ స్థానిక ఎబిఆర్ డిగ్రీ కాలేజి ద్వితీయ సంవత్సరం, బిఎస్సీ కంప్యూటర్స్ విద్యార్థి సొంటి రామ్ మల్లేష్ కాలేజీలో తనపై గెస్ట్ ఫ్యాకల్టీ నారాయణ కక్షపూరితంగా వ్యవహరించటం విచారకరమని అన్నారు. కాలేజి నుండి టీసీ ఇచ్చి చదువుకు దూరం చేయాలని ఏకపక్షంగా బెదిరించడంతో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. వెంటనే సస్పెండ్ చేసినా విద్యార్థిని తిరిగి కాలేజీలో చదువుకునే విధంగా అడ్మిషన్ ఇవ్వాలని, గొడవకు కారణమైన గెస్ట్ ఫ్యాకల్టీ నారాయణపై చర్యలు తీసుకోవాలని, కంప్యూటర్ సైన్స్ విభాగానికి నారాయణ కాకుండా ఫ్యాకల్టీని మరొకరిని కేటాయించాలని కోరారు. చదువుకు దూరం అవుతున్నాననే కారణంతో ఆత్మహత్య ప్రయత్నం చేసి పట్టణంలో ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థి సస్పెండ్ విషయం పూర్తి స్థాయిలో విచారణ చేసి కారణమైన సంబంధిత గెస్ట్ ఫ్యాకల్టీ, తోటి విద్యార్థులను ఆర్జెడి స్థాయి అధికారులు విచారించి విద్యార్థి భవిష్యత్తుకు నష్టం జరగకుండా చూడాలని కోరారు. చరిత్ర కలిగిన ఎబిఆర్ డిగ్రీ కాలేజీలో విద్యార్థుల పట్ల సానుకూలత, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఎబిఆర్ కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి క్రీడా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో అండర్ 14, 17 బాలికల డివిజనల్ స్థాయి జట్లు ఎంపిక నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి హాజరైన విద్యార్థుల నుండి జూనియర్, సీనియర్ విభాగాల్లో ఖోఖో, కబడ్డీ, చెస్, యోగ, అథ్లెటిక్ విభాగాల్లో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు డివిజనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ఎంఈఓ నవీన్ కు మార్, పులి లాజర్, హెచ్‌ఎం కాటూరి లక్ష్మీనారాయణ అభినందించారు. కె శ్రీనివాసరావు, తుమ్మా బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, పద్మావతి, తరుణ్ పర్యవేక్షణలో నిర్వహించారు.

డివిజనల్ పోటీలకు ఎంపికైన బాల, బాలికల జట్లు

ట్రాన్స్‌ఫార్మర్ మార్చరా..!

- దిమ్మెను ఏర్పాటు చేసుకున్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు
- ప్రజలకు తప్పని విద్యుత్ కష్టాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

దశాబ్దాలకాలంగా పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కదల నంటోంది... అందుకు విద్యుత్ శాఖ అధికారులే కారణమనే ఆరోపణలు వినిపిస్తోన్నాయి. గ్రామంలోని కరెంటు కష్టాలను చెక్ పెట్టేందుకు గ్రామస్తులు సొంత నిధులతో దిమ్మెను ఏర్పాటు చేసి ఏడాది అవుతున్నా ట్రాన్స్‌ఫార్మర్ మార్చలేదు. దీంతో వర్షాలు పడినప్పుడల్లా కరెంటు పోతే ఒకటి, రెండు రోజులు చీకట్లో ఉండాల్సిన పరిస్థితి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండల పరిధిలోని తెల్లబాడు గ్రామానికి విద్యుత్ సరఫరా అందించే ట్రాన్స్‌ఫార్మర్ దశాబ్దాల కాలంగా పొలాల్లో ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైన సందర్భంలో దానిని బాగు చేయాలంటే విద్యుత్ శాఖ

గ్రామస్తులు ఏర్పాటు చేసిన దిమ్మె

సిబ్బంది పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. సమ్మర్‌లో కరెంటు పోయిన వెంటనే పొలాల్లో నుంచి వెళ్లి త్వర త్వరగా బాగు చేస్తారు. అదే వర్షాలు పడే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయితే ఒకటి లేదా రెండు రోజులు గ్రామస్తులకు కరెంటు ఉండదు.కరెంట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూపులు గ్రామస్తులకు తప్పడం లేదు. ఎందుకంటే ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు వెళ్లేందుకు దారి లేదు. పొలాల్లోని బురద ఆరితేగాని అక్కడకు వెళ్లలేరు. ఒకవేళ వెళ్లాల్సి వస్తే ఆ నీళ్లలో నుండి నడిచి వెళ్లి మరి బాగు చేయాలి. ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయిన ప్రతిసారి కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండటంతో తమ సమస్యను పట్టించుకోండి అని చాలా సంవత్సరాల నుంచి అధికారులను గ్రామస్తులు అడుగుతున్నారు. అడిగిన ప్రతిసారి చేస్తామంటున్నారే తప్ప ఇంత వరకు ఎవరూ తమ ఇబ్బందులను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు గ్రామస్తులే ఓ అడుగు ముందుకు వేశారు. సొంతగా రూ.30 వేలు వరకు ఖర్చు చేసి రోడ్డు పక్కన దిమ్మెను ఏర్పాటు చేశారు. ఇంక తమకు కరెంటు కష్టాలు ఉండవులే అని అంతా భావించారు. ఆ దిమ్మెను ఏర్పాటు చేసి సంవత్సరం అవుతున్నా పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇంత వరకూ ఇక్కడికి మార్చలేదు. ఎప్పుడు మారుస్తారో కూడా అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చి విద్యుత్ కష్టాలు తీర్చాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

సహనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. మండల పరిధిలోని 25 గ్రామాలకు చెందిన 117 మంది లబ్ధిదారులకు రూ. 56, 26, 494 చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్ , కార్యదర్శి కాకర్ల లక్ష్మీ వరప్రసాదు, క్లస్టర్ ఇన్‌ఛార్జి గుమ్మడి సాయిబాబా, స్వర్ణ అనురాధ, జాన్సీ, ధనుష్, జాన్సన్ ,సెల్వం, చంద్రబాబు, పెంట్యాల శ్రీను, కనగాల రామకృష్ణ ,మెట్టు సుబ్బయ్య, కనగాల శ్రీను, తిరుమల శెట్టి శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-కొత్త పట్నం

కొత్తపట్నం విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 15న ఒంగోలు లోని డిఆర్ఆర్ ఎంఎం స్కూల్ నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 విభాగాల్లో తమ విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అండర్-14 విభాగంలో కె.వాసు, కె.గౌతమ్, కె.జయశ్రీ, కె.వినీత రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్-17 విభాగంలో పి.యామిని,ఎం.స్వైలీ గ్రేస్ ,వి. ఆదినారాయణ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఫిజికల్ డైరెక్టర్లు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, భాను ప్రతాప్, ఎస్‌కె. ఫయాజ్ , స్టాఫ్ సెక్రటరీ హరిబాబు పాల్గొన్నారు.

పచ్చని చెట్లను నరికిన అక్రమార్కులు

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ప్రతి ఇంట్లో ఓ మొక్కను నాటి, దాని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలంటూ ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. అయితే నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి అందుకు విరుద్ధంగా ఉంది పరిస్థితి. పచ్చదనం, పర్యావరణ రక్షణ కోసం గతంలో మనం - మన ఊరు మన ఈదుమూడి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలు, వీధులు, శ్మశాన వాటిక, చెరువు కట్టపై మొక్కలు నాటారు. వాటిని సంరక్షించి పెద్దపెద్ద చెట్లను చేశారు. అయితే కొందరు అక్రమార్కులు ఆ చెట్లను నిలువునా నరికి సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో ఉన్నత పాఠశాల ఆవరణలోని చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుంటించారు. విద్యుత్ తీగలకు అడ్డం వస్తున్నాయనే సాకుతో శ్మశాన వాటికలోని చెట్లను నరికి వేశారు. తాజాగా చెరువు కట్టపై ఉన్న 50 పెద్ద పెద్ద చెట్లను మంగళవారం నరికి వేశారు. వాటిని ముక్కలు గాచేసి అమ్ముకానికి తరలిస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమంగా చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చెట్ల నరికి

అక్రమార్కులు నరికిన చెట్లు

అక్రమార్కులు నరికిన చెట్టు

వేతపై పంచాయతీ కార్యదర్శి రంగారెడ్డిని ఫోన్ ద్వారా వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ అందుబాటులో లేదు. ఎంపిడిఒ తేళ్ళ రవికుమార్‌ను వివరణ కోరగా తాము చిల్లచెట్లు తొలగించడానికి మాత్రమే అనుమతులు ఇచ్చామని, పెద్ద చెట్లు నరకడానికి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరుపుతామని తెలిపారు. ఎండో మెంట్ ఇఒ రామకృష్ణను వివరణ కోరంగా చిల్లచెట్లను తొలగించి చెరువు చుట్టూ కంచె వేయాలని నిర్ణయించిన తెలిపారు. పెద్ద,పెద్ద చెట్లు నరికిన విషయం గురించి తమ తెలియదని తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరుపుతామని తెలిపారు.

చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి
కావూరి వాసు, స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు

ఈదుమూడి గ్రామంలో చెరువు కట్టపై ఉన్న పెద్ద,పెద్ద చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి. చెట్ల నరికి వేతపై గ్రామస్తులు జిల్లా కలెక్టరు, జిల్లా న్యాయమూర్తి, డిపిఒ ,మండల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొత్తపట్నం

పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పనితీరు సక్రమంగా లేదని అనేక ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు అయిందని త్వరలోనే ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకుంటామన్నారు. గ్రామాల్లో పర్యటించి పారిశుధ్యం, విద్యుత్, నీటివసతి, వీధి దీపాలు వెలుగుతున్నాయా లేదా అని పరిశీలించి

మాట్లాడుతున్నఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

అధికారులతో రివ్యూ చేస్తామన్నారు.ఈ సమావేశంలో ఎంపిడిఒ శేషుబాబు, తహశీల్దారు శాంతి, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ జడ్‌పి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్.పద్మజ మంగళవారం తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన మూడవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టార్గెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని ప్రకాశం జిల్లా జట్టు విజయంలో సత్తాచాటి ఎం. దిలీప్, డి. అక్షర,ఎ. వర్షిణి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ విద్యార్థులు అక్టోబర్‌లో మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు పి. శ్రీనివాసరావు, ఎండి. అన్వర్‌ను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఫాతిమాను అభినందిస్తున్న అధ్యాపకులు

'పేస్' విద్యార్థినికి బంగారు పతకం

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో సివిఎస్‌సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్‌కె.ఫాతిమా రాష్ట్ర స్థాయి గట్కా పోటీల్లో బంగారు పతకం సాధించారు. ఈనెల 13,14 తేదీల్లో కృష్ణాజిల్లా విజయవాడలోని లాయోలా ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి గట్కా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సింగిల్ సొట్టి(టి) విభాగంలో ఫాతిమా అద్భుతమైన ప్రతిభను కనపరిచి బంగారు పతకం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఫాతిమాకు మంగళవారం అభినందన సభ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ జివికె. మూర్తి, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సివి.సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్ డాక్టర్ ఆర్. వీరాంజినేయులు , కళాశాల ఎఒ ఎం.రమణబాబు, డీన్ ఆఫ్ ప్లేస్‌మెంట్ రూపాఅక్సేన్, సిఇసి విభాగాధిపతి డాక్టర్ గిరిబాబు , కోచ్ జ్యోత్స్న దేవి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు .

కార్యదర్శులతో మాట్లాడుతున్న జిల్లా అధికారి సువార్త

అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-సింగరాయకొండ

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి సిహెచ్.సువార్త మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలపై నివేదిక అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీని సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి నివేదికలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమణి డిప్యూటీ ఎంపిడిఒ రమేష్ బాబు , ఏడీఈ సిద్ధార్థ, ఎఒ జివి.కృష్ణారావు గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేషన్ సరుకులు ఎక్కడైనా తీసుకోవచ్చు

స్మార్ట్ రేషన్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలో 43వ రేషన్ షాపు వద్ద అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు శాసన సభ్యులు నక్క ఆనందబాబు మంగళవారం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూ ఆర్ కోడ్ ఆధారిత సాంకేతికతతో స్మార్ట్ రేషన్ కార్డులు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్డులు సహాయంతో రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ పొందవచ్చని అన్నారు. డీలర్ల అక్రమాలు అరికట్టవచ్చని, పిడిఎఫ్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. స్మార్ట్ కార్డులు ద్వారా వేలు ముద్రలు పడకపోతే స్కాన్, స్వైప్ ద్వారా రేషన్ పొందవచ్చని అన్నారు. గతంలో 2జి నెట్వర్క్ కారణంగా సర్వర్ సమస్యలు వచ్చేవని, ఇప్పుడు 5జి నెట్వర్క్ ద్వారా అలాంటి సమస్యలు రాకుండా రేషన్ పంపిణీ మరింత వేగవంతం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తహాశీల్దారు బి వెంకటేశ్వర్లు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి మధుసూదన్ ప్రసాద్ పాల్గొన్నారు.

పంగులూరు : మండలంలో స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ సిద్ధంగా ఉన్నట్లు తహాశీల్దారు పి సింగారావు తెలిపారు. మండలానికి 14,874 క్యూ ఆర్ కోడ్ బేసిడ్ స్మార్ట్ రైస్ కార్డులు వచ్చాయని తెలిపారు. వాటిని త్వరలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా పంపిణీ చేసేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు.

చెరుకుపల్లి : ప్రజలకు నిత్యవసరాలు సులభతరంగా అందించేందుకు, రేషన్ పంపిణీలో అవకతవకలు నివారించేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులు ప్రవేశ పెట్టిందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు. రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి కార్డులు పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన కన్వీనర్ మత్తి భాస్కరరావు, తహాశీల్దారు పద్మావతి, టిడిపి మండల అధ్యక్షుడు తాత ఏడుకొండలు, పూషడపు కుమారస్వామి, ఎంఆర్‌కె మూర్తి, మల్లాది రామకృష్ణ, దివి రాంబాబు, సొంటి సుబ్బయ్య, డీలర్ల సంఘ నాయకులు టి రవిచంద్రరెడ్డి, నాగుల పున్నారావు పాల్గొన్నారు.

బాపట్ల : మండలంలో 4462 రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తహాశీల్దారు షేక్ సలీమా తెలిపారు. 96 రేషన్ షాపుల్లో ఈ స్మార్ట్ కార్డులు పంపిణీ జరుగుతుందని అన్నారు. వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్ద స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు. ఇంకా 250 కార్డులు రావాల్సి ఉందన్నారు.

రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన క్యూ ఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రైస్ కార్డులతో రేషన్ సరుకులు ఏ రేషన్ షాపు నుండైనా కార్డుదారుడు తీసుకోవచ్చని ఆర్డిఓ రామలక్ష్మి తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్‌తో కలిసి ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్డులో తప్పు, ఒప్పులు, చేర్పులు, మార్పులు సరిచేసుకొనుటకు అక్టోబర్ 31వరకు ఆయా సచివాలయాల పరిధిలో కార్డు దారుడు సరి చేయించుకోవచ్చని తెలిపారు. నియోజకవర్గంలో 83409 మంది రేషన్ కార్డు దారులు ఉన్నారని, వీటిలో రేపల్లెలో 29811, నగరంలో 16210, నిజాంపట్నంలో 18904, చెరుకుపల్లిలో 18484 కార్డుదారులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో తహాశీల్దారు ఎం శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ, కృష్ణా పశ్చిమ డెల్టా సాగునీటి సంఘం చైర్మన్ పి మురళీధరరావు, తాత ఏడుకొండలు, డీలర్స్ టౌన్ ప్రెసిడెంట్ సజ్జ విజయలక్ష్మి, డీలర్స్ రూరల్ ప్రెసిడెంట్ వాకా అమ్మరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి

రైతుకు ఎఎంసి వెన్నుదన్నుగా నిలవాలి

ప్రజాశక్తి - బాపట్ల

వ్యవసాయంలో రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ విశేష కృషి చేయాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఎఎంసి చైర్మన్, డైరెక్టర్లు అధికారులతో మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎఎంసి కార్యాలయంలో కమిటీ సమీక్ష సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో రైతులకు విత్తనం నుండి పంట మార్కెటింగ్ వరకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని అన్నారు. దీనికి తోడు గ్రామాల్లో పంట పొలాలకు వెళ్లేందుకు అంతర్గత రహదారుల ఆవశ్యకత గుర్తించాలని అన్నారు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను భద్రపర్చుకునేందుకు మార్కెట్ కమిటీ ద్వారా గిడ్డంగులు సమకూర్చి రైతులకు అవసరమైన రుణ సదుపాయం కల్పించాలని అన్నారు. దీంతోపాటు నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చెక్ పోస్టులను మరింతగా పటిష్ట పరిచి రావాల్సిన సెస్ ద్వారా ఆర్థిక వనరులు సమకూర్చుకొని కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

మాట్లాడుతున్న నరేంద్ర వర్మ

దీనికి తోడు ప్రభుత్వం సరఫరా చేసే యూరియా అవసరమైన రైతులకు సక్రమంగా సరఫరా జరుగుతుందా లేదా అనే అంశాన్ని కమిటీ డైరెక్టర్లు పరిశీలించాలని అన్నారు. సమావేశంలో ఎఎంసి చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ ఏపూరి భూపతిరావు, డైరెక్టర్లు అడపాల శ్రీరామయ్య, గొట్టిపాటి శ్రీకృష్ణ, కారుమంచి వెంకాయమ్మ, మన్నె సునీత, గుడిపల్లి శారద, క్రోసూరి నాంచారమ్మ, పమిడి శివ పార్వతి, నిజంపట్నం నాగరాజు, కారుమూరి షారా కుమారి, పఠాన్ కరిముల్లా, షేక్ అబ్జూరూన్, చుక్క నర్మద పాల్గొన్నారు.

పోటీలు నిర్వహిస్తున్న టాటా కన్సల్టెన్సీ ప్రతినిధులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక జెడ్‌పి బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు టాటా కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో మంగళవారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పొన్నూరు మనోజ్ఞ, భార్గవి, గంటా లక్ష్మీ చైత్ర, పి మధుమిత, బొడ్డు హేమ, బి పార్థు కుమార్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. హెచ్‌ఎం దేవరకొండ సరోజిని ద్వారా విజేతలకు పతకాలతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కె సోమశేఖర్, ఎల్ అంజమ్మ, ఉమ్మిటి వేణుగోపాలరావు, అత్తులూరి సుబ్బారావు, పెండెం పోతురాజు, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

డ్రోన్ టెక్నాలజీతో సాగు సులభం

ప్రజాశక్తి - అద్దంకి

డ్రోన్ టెక్నాలజీతో సాగు సులభతరం చేసుకోవచ్చని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని పేరాయపాలెం, మోదేపల్లి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన ప్రకాశం ఆత్మ సౌజన్యంతో రైతులకు డ్రోన్ ద్వారా మందులు పిచికారీ విధానం ప్రయోగాత్మకంగా వివరించారు. నానో యూరియా, నానో డిఎపి మందులు అందించారు. నానో యూరియా వాడేటప్పుడు ఇతర పురుగు మందులు కలిపి పిచికారీ చేయకూడదని సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూరియా అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులు ఉంచుతామని, రైతులు అవసరం మేరకే ఎరువులు వినియోగించాలని అన్నారు. కార్యక్రమంలో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, ఎఇఒ కోటేశ్వరరావు, విఎఎ పృథ్వీ, పేరాయపాలెం సర్పంచ్ రామకృష్ణ, నర్రా వీరయ్య, భీమని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముండ్లమూరు : మండలంలోని పోలవరం, వేంపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ తిరుమల మాట్లాడారు. ప్రతి రైతు తను సాగు చేసిన పంట ఈ క్రాప్ బుకింగ్ చేపించుకోవాలని చెప్పారు. ఈ క్రాప్ బుకింగ్ వల్ల రైతుకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నానో ఎరువులు వినియోగించుకోవాలని తెలిపారు. పంటకు అవసరమైన యూరియా మోతాదులో సగభాగం యూరియా రూపంలో సగభాగం నానో యూరియా రూపంలో వాడుకోవాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని చెప్పారు. కార్యక్రమంలో విఎఎ ఆంజనేయులు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

డ్రోన్ టెక్నాలజీ వివరిస్తున్న ఎఇఒ కె వెంకటకృష్ణ

సంతమాగులూరు : మండలంలోని రైతులకు పంట సాగును బట్టి యూరియా అందజేస్తున్నట్లు ఎఒ షేక్ సైదా తెలిపారు. మండలంలోని ఏల్చూరు రైతు సేవ కేంద్రం ద్వారా 28టన్నుల యూరియా రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ పట్టాభిరామయ్య, సొసైటీ మాజీ అధ్యక్షులు దుద్దేల గాలెయ్య పాల్గొన్నారు.

రేపల్లె : మండలంలోని పేటేరు రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎడిఎ ఎ లక్ష్మీ మాట్లాడారు. ఈ పంట నమోదు చేసుకోవాలని చెప్పారు. నానో యూరియా పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విఎఎ రాయల్ బాబు, సర్పంచ్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : జీవన ఎరువుల వాడకాన్ని పెంచాలని, తద్వారా నేల సారవంతంగా మారుతుందని ఎఒ ఎండి ఫారూఖ్ సూచించారు. మండలంలోని ఆరుంభాక, కావూరు గ్రామాల్లో రైతులతో మాట్లాడారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి, జీవన ఎరువుల వాడకాన్ని పెంచాలని చెప్పారు.

భట్టిప్రోలు : ఆత్మ సౌజన్యంతో మండలంలోని వెల్లటూరులో నానో యూరియాపై మంగళవారం అవగాహన కల్పించారు. ఎఒ బి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నానో యూరియా వాడటం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎఇఒ వి బుష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు టిడిపి అధ్యక్షులు మాదాల సుబ్బారావు ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఆవుల నాగేశ్వరరావు, హెచ్‌ఎం అమిర్ జాన్, నాయకులు సన్నె బోయిన వెంకటరావు, దానబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆటల పోటీసలు ప్రారంభిస్తున్న ఎంఇఒ కోటేశ్వరరావు

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని చవిటి పాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి బాల, బాలికల ఆటల పోటీలు ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు ఆటల పోటీల ద్వారా మంచి ఆరోగ్యం పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి వల్లెపు వీరాంజనేయులు, మాజీ సర్పంచి గూళ్ళ కొండలు, పాఠశాల హెచ్‌ఎం డి డేవిడ్, ఎంఈఓ2 దినేష్ కుమార్, గ్రామ పెద్దలు జి శ్రీనివాసరావు, క్రీడా పోటీల మండల కో ఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఎఇ సురేష్‌ను సన్మానిస్తున్న రోటరీ ప్రతినిధులు

విద్యుత్ ఎఇ సురేష్‌కు సన్మానం

ప్రజాశక్తి -యద్దనపూడి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి మంగళవారం నిర్వహించారు. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎఇ తూమాటి సురేష్ బాబును సన్మానించారు. విశ్వేశ్వరయ్య ఏమి టెక్నాలజీ లేని రోజుల్లో మంచి బ్రిడ్జిలు, తిరుపతికి మెట్ల మార్గం, డ్యాంలు ఇంకా ఎన్నో రకాల సేవలు చేసి భారతరత్న అవార్డు పొందిన ఆయన పుట్టిన రోజునే ఇంజనీర్స్ డే గా ప్రకటించారని అన్నారు. ఎఇని శాలువ, బొకేతో సన్మానించారు. సన్మాన గ్రహీత ఎఇ సురేష్ బాబు మాట్లాతూ ఈ సన్మానం తన భాధ్యత మరింత పెంచిందని అన్నారు. తన విధులు నాశక్తి వంచన లేకుండా చేసే ప్రయత్నం చేస్తానని అన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని కుంకలమర్రు, కారంచేడు గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో యూరియా మంగళవారం పంపిణీ చేశారు. రెండు గ్రామాల్లో 299 మంది రైతులకు 640 బస్తాలు పంపిణీ చేసినట్లు తహాశీల్దారు నాగరాజు, ఎఒ ఎం నాగరాజు తెలిపారు. ఎరువుల కోసం రైతులు అధైర్యం పడొద్దన్నారు.

ప్రజాశక్తి 7
బుధవారం 17 సెప్టెంబర్ 2025

కార్మికులకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సహకారం

ప్రజాశక్తి - బాపట్ల

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పురపాలక సంఘం సమగ్ర సమన్వయంతో వ్యర్థాల సేకరణ కార్మికులను గుర్తించి వారికి నమస్తే పథకంతో ప్రయోజనాల కల్పనకు పురపాలక సంఘం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుందని మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి అన్నారు. వ్యర్థ సేకరణ కార్మికుల నమోదు కార్యక్రమాన్ని పట్టణంలోని 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సఫాయి కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలో నమస్తే పథకం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా వ్యర్థ సేకరణ కార్మికుల పేర్లు

మాట్లాడుతున్న కమిషనర్ రఘునాథరెడ్డి

నమోదు చేసి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రమాదాల బారిన పడకుండా సంరక్షించడానికి అవసరమైన పిపిఈ కిట్లు అందిస్తామని అన్నారు. సురక్షితమైన భద్రత, మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తారని అన్నారు. అదేవిధంగా దీర్ఘకాలిక అభివృద్ధి పథకాలతో ఆయా కుటుంబాలను అనుసంధానం చేసి తద్వారా సామాజిక ఆర్థిక స్థితిగతులు మెరుగు పర్చడంతోపాటు ప్రభుత్వం రూ.5 లక్షల బీమా చేస్తుందని తెలిపారు. పట్టణంలో 40మంది వ్యర్థ సేకరణ కార్మికుల పేర్లు నమోదు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ టి అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా వివిధ జిల్లాల్లోని వ్యర్థ సేకరణ కార్మికుల వివరాల నమోదు బాధ్యతను చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సిహెచ్ కరుణ, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇఇ జి భాస్కరరావు

విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - నిజాంపట్నం

విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని ఆపరేషన్స్ ఈఈ జి భాస్కరరావు అన్నారు. విద్యుత్ విజిలెన్స్, ఆపరేషన్స్ విభాగం సంయుక్తంగా మండలంలోని గ్రామాల్లో విస్తృత తనిఖీలు చేశారు. తనిఖీలో 42 మంది అధికారులు, 125 మంది సిబ్బంది కలిసి 42 బృందాలుగా 4214 సర్వీసులను పరిశీలించినట్లు తెలిపారు. మీటర్లు ఉన్నప్పటికీ అక్రమంగా విద్యుత్ వాడుతున్న 4 గురికి రూ.2లక్షలు, మీటర్ లేకుండా విద్యుత్ వాడుతున్న ఇద్దరికి రూ.30వేలు, ఇతర కేటగిరీల్లో విద్యుత్ వాడుతున్న 4 గురికి రూ.80 వేలు, అనుమతించిన లోడు కంటే అధిక విద్యుత్ వాడుతున్న 44 మందికి రూ.4.5 లక్షల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. రూ.7.6 లక్షలు రికవరీ చేసినట్లు తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉంటే అధికారులను సంప్రదించాలని సూచించారు. తనిఖీల్లో డీపీఈ ఎం భాస్కరరావు, డీఈఈ ఆపరేషన్స్ ఎన్ సురేష్ బాబు, డీఈఈ డీపీఈ విజయ్ శ్రీనివాస్, స్థానిక ఏఈ టి సహదేవుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్ఛార్జి ఎంపిడిఒ వెంకటస్వామి

19 లోపు 'వాహన మిత్ర'కు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న వాహన మిత్ర పథకానికి అర్హులైన ఆటో, క్యాబ్, టాక్సీ డ్రైవర్లు దరఖాస్తులు చేసుకోవాలని ఇన్చార్జి ఎంపిడిఒ వెంకట స్వామి మంగళవారం తెలిపారు. దరఖాస్తు ఫారంలో వివరాలన్నీ నమోదు చేసి సంబంధిత సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్లకు అందజేయాలని తెలిపారు. దరఖాస్తుదారుని ఆధార్ నెంబరు, మొబైల్ నెంబరు, కుల ధృవీకరణ పత్రానికి సంబంధించిన నంబరు, బ్యాంక్ అకౌంట్ వివరాలను జత చేయాలని చెప్పారు. వాహన గుర్తింపు సంఖ్య, డ్రైవింగ్ లైసెన్సు జారీ చేసిన తేదీ, కార్యాలయం పేరు వివరాల అందజేయాలని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15వేలు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. దరఖాస్తు తోపాటు వివరాలకు సంబంధించిన జిరాక్స్ కాపీలు జతపరచాలని తెలిపారు. వాహన మిత్రకు కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఈ నెల 19లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గతంలో వాహన మిత్ర పొంది ఉన్న ఆటో, క్యాబ్, టాక్సీ డ్రైవర్లు గ్రామ సచివాలయాల్లో ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు.

నేడు ఉపాధ్యాయుల రణభేరి జాతా

ప్రజాశక్తి -పంగులూరు

ఆర్థిక, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ నిర్వహిస్తున్న రణభేరి జాతా ఈ నెల 17న జిల్లాలో ప్రారంభమవుతుందని యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ వి ఏడుకొండలు మంగళవారం తెలిపారు. జాతాలో సమస్యల సేకరణ, ఉపాధ్యాయులతో చర్చించటం, తదుపరి నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం ఉదయం రేపల్లెలో జాతా ప్రారంభ అవుతుందని తెలిపారు. కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె, నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి, చుండూరు, అమృతలూరు, వేమూరు, కర్లపాలెం, చందోలు, బాపట్ల, చీరాల, పర్చూరు, ఇంకొల్లు, పంగులూరు, అద్దంకి, కొరిసపాడు, మార్టూరు, యద్దనపూడి, బల్లికురవ, సంతమాగులూరు ప్రాంతాల్లో పర్యటిస్తుందని తెలిపారు. ఎం హనుమంతరావు, యుటిఎఫ్ నాయకులు పాల్గొంటారని తెలిపారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గుడ్ టచ్ బాడ్ టచ్, శక్తి యాప్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని శక్తి టీం ఎస్ఐ హరిబాబు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ మొయిన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మత్తు పదార్థాలపై జాగ్రత్తలు పాటించే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న శక్తి యాప్ గురించి వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా వెంటనే పోలీసులను సంప్రదించవచ్చని చెప్పారు. ఈ యాప్ వాడకంపై ప్రదర్శన చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. సమాజం పట్ల

అవగాహన కల్పిస్తున్న శక్తి టీం ఎస్ఐ హరిబాబు

అవగాహన పెంచుకోవడం ద్వారా నేరాలు, చెడు అలవాట్లను అరికట్టవచ్చని అన్నారు. గుర్తుతెలియని అపరిచితులు ఎవరైనా తినుబండారాలు ఇస్తున్న వాటిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో శక్తి టీం కానిస్టేబుల్ సుబ్బారావు, హెచ్ఎం పాల్గొన్నారు.

పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాలకు రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి - బాపట్ల

పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాలకు అర్హులైన విద్యార్థుల వివరాలు జ్ఞానభూమి కళాశాల లాగిన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జె రాజ దెబోరా మంగళవారం తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్కు అర్హులైన విద్యార్థుల వివరాలు జ్ఞానభూమి కళాశాల పోర్టల్లో లాగిన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. ఈ పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ ఫ్రెష్, రీన్యూవల్ విద్యార్థుల రిజిస్ట్రేషన్ను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఆయా కళాశాలల ప్రధానాచార్యులు విద్యార్థుల వివరాలు సమర్థవంతంగా ఒటిపి ద్వారా ధృవీకరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో తమ ఐదంచెల పరిశీలన ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలల యాజమాన్యాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులు పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ అర్హులని పేర్కొన్నారు. విద్యార్థుల వివరాలు జ్ఞానభూమి పోర్టల్లో ఈ నెల 30 లోగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

క్రీడలతో శరీర దారుఢ్యం, మానసిక వికాసం

ప్రజాశక్తి - కర్లపాలెం

క్రీడలు పోటీతత్వం అలవర్చడం తోపాటు మానసిక వికాసం కలిగిస్తాయని మండలంలోని యాజలి జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయశ్రీ అన్నారు. వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజేతల వివరాలు ప్రకటించారు. 600మీటర్ల పరుగు పందెంలో షేక్ రిహానా ప్రథమ స్థానం, షాట్ పుట్ విభాగంలో నాగ పల్లవి ద్వితీయ స్థానం, అండర్ 17 బాలుర షాట్ పుట్, లాంగ్ జంప్ విభాగంలో పఠాన్ జహీర్ భాషా ఖాన్ ప్రథమ స్థానం, సాధించినట్లు తెలిపారు. జట్టు క్రీడా విభాగంలో అండర్ 17 కబడ్డీ బాలికల జట్టు ప్రథమ స్థానం, అండర్ 14 విభాగం

పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలు

కబడ్డీ బాలికలు, బాలుర జట్లు ప్రథమ స్థానం, అండర్ 17 విభాగం కోకో బాలికలు, బాలుర జట్లు ప్రథమ స్థానం, అండర్ 14 విభాగం బాలికలు, బాలురు జట్లు ప్రథమ స్థానం సాధించి మండల జట్లుకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పిడి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నేడు శక్తి అభియాన్ ప్రారంభం

ప్రజాశక్తి - పంగులూరు

డాక్టర్ కె శివ చెన్నయ్య

మహిళలను ఆరోగ్యంగా, బలమైన కుటుంబాలుగా తయారు చేసేందుకు స్వస్థ నారి, శక్తి కుటుంబ అభియాన్ కార్యక్రమం ఈ నెల 17న పిహెచ్సిలో ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ శివ చెన్నయ్య తెలిపారు. అక్టోబర్ 2 వరకు కొనసాగుతుందని చెప్పారు. మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. రక్తపోటు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ల పరీక్షలు చేస్తామని అన్నారు. సమయానికి పరీక్ష చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించుకునే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఆరోగ్యకరంగా జీవించేందుకు స్క్రీనింగ్ చేయించుకోవటం ఎంతో మంచిదన్నారు. దీని ద్వారా పోషణ అభియాన్, ఈ ల్యాబ్ టెస్టింగ్, వైద్య సలహాలు, ఉచిత మందులు, మహిళలు, పిల్లలకు నిరోధక ఆరోగ్య పరీక్షలు, కుటుంబ ఆరోగ్యంపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.

పాఠశాలకు ఫ్రిజ్ బహూకరణ

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని పూసపాడు ఎస్కెవివిఎస్ ఉన్నత పాఠశాల 2006-07 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల అవసరాలకు 4%ఉ%లీటర్ల సరిపడా కూల్ ఫ్రిడ్జ్ మంగళవారం బహూకరించారు. ఫ్రిజ్ను హిందీ ఉపాధ్యాయురాలు వి సుబ్బాయమ్మ చేతులు మీదగా ప్రారంభించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నల్లూరి తిరుపతి రాయుడు, యార్లగడ్డ రామక్రిష్ణ, నవులూరి విజయదుర్గ, నిమ్మగడ్డ అలేఖ్య, గంట పద్మజశ్రీ, సూద సుస్మిత పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంచుతున్న దృశ్యం

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

విశ్వకర్మ జయంతి సందర్భంగా స్థానిక పిహెచ్సి ఆవరణలో రోగులకు పండ్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఓంకార్ శర్మ మాట్లాడుతూ ఈ సమాజానికి విశ్వకర్మలు చేసిన సేవలు వివరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, డాక్టర్ కె శివ చెన్నయ్య, మిడిదొడ్డి సుబ్బారావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పూసపాటి సాంబశివరావు, రవిచంద్ర చారి పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలపై చలో అసెంబ్లీ

ప్రజాశక్తి - చీరాల

కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న చలో అసెంబ్లీ జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య కోరారు. రాష్ట్రంలోని కౌలు రైతులందరికీ కౌలు కార్డులు జారీ చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కౌలు రైతులకు తక్షణమే రుణ సౌకర్యం కల్పించాలని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కౌలు రైతులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చలో అసెంబ్లీ పోరాటంలో కౌలు రైతులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

'అశ్లీల' బోధన.?

- నీతి తప్పిన లెక్కల మాస్టారు
- విద్యార్థులకు పాఠాలకు బదులు.. ఆశ్లీల వీడియోలు చూపిస్తున్న ఉపాధ్యాయుడు
- గతంలో సస్పెన్షన్‌కు గురైనా మారని తీరు
- పాకల హైస్కూల్‌లో పరిస్థితి

ప్రజాశక్తి-శింగరాయకొండ

విద్యార్థులకు మంచి బుద్ధులు నేర్పి.. వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువే దారి తప్పాడు. నీతి పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడే నీతిమాలిన పని చేస్తున్నాడు. విద్యార్థులకు పాఠాలకు బదులు సెల్‌ఫోన్‌లో అశ్లీల దృశ్యాలు చూపిస్తూ.. ఉపాధ్యాయ వృత్తికే కళంకంగా మారాడు. శింగరాయకొండ మండలం, పాకల హైస్కూల్‌లో లెక్కల మాస్టారు తీరు వివాదాస్పదంగా మారింది.

పాకల జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పని చేస్తున్న లెక్కల ఉపాధ్యాయుడు సిద్ధు వెంకట నాగప్రసాద్ విద్యార్థులకు పాఠాలు చెప్పడం లేదు. విద్యార్థులకు తన సెల్‌ఫోన్ ఇచ్చి యూట్యూబ్‌లో ఆశీల్ల దృశ్యాలు చూపుతూ వారిని తప్పుదోవ పట్టిస్తున్నాడు. అదేమని అడిగితే ప్రధానోపాధ్యాయుడిని సైతం బెదిరిస్తున్నాడు. తనకు రాజకీయ నాయకులు తెలుసునని, జిల్లా విద్యాశాఖ అధికారులు తెలుసంటూ తోటి ఉపాధ్యాయులపై కూడా పెత్తనం చేస్తున్నాడు. ఈ ఉపాధ్యాయుడు గతంలో దోర్నాల, అర్ధవీడు, తెల్లపాడు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేశాడు. గతంలో వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. తెల్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పనిచేస్తున్న సమయంలో విద్యార్థుల ట్యాబ్‌లకు రకరకాల అశీల్ల వీడియోలు పంపటంతో విద్యార్థుల తల్లిదండ్రులు సదరు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. ఆ నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. ఆ తర్వాత శింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ హైస్కూల్‌కి వచ్చాడు. ఇక్కడికి వచ్చిన తర్వాత కూడా ఆయన తీరులో మార్పు రాలేదు. లెక్కలు పక్కన పెట్టి పిల్లలకు సెల్‌ఫోన్‌లో వీడియాలు చూపిస్తున్నారు. ఈ విషయం గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ ఫలితం లేదు. ఈ ఉపాధ్యాయుడిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కీలక రంగాలన్నీ సంక్షోభంలోనే.!

- 17 శాతం వృద్ధి రేటు ఎలా సాధ్యం.?
- కలెక్టర్లకు ఇదే ఉపదేశం చేసిన సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో పురోగతిని బట్టే వృద్ధి రేటు అంచనా వేస్తారు. సిఎం చంద్రబాబు రెండు రోజుల పాటు నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో కీలక ఎజెండా ఈ ఏడాది 17 శాతం వృద్ధి రేటు సాధించాలని హితబోధ చేశారు. ఇప్పుడు 12 శాతం ఉందని తేల్చారు. అయితే ఒక ఏడాదిలో 5 శాతం అదనంగా వృద్ధి రేటు సాధ్యమా? అనేదీ ఆలోచించాలి. ఎందుకంటే కీలకమైన మూడు రంగాల్లో ఎంతో పురోగతి ఉండాలి. ఎటువంటి సమస్యలూ ఉండకూడదు. అప్పుడే అది సాధ్యమవుతుంది. ఇప్పుడు వృద్ధి రేటును పెంచేందుకు దోహదపడే వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాలు మూడూ సంక్షోభంలోనే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆశించిన వృద్ధిరేటుపై సందిగ్ధం నెలకొంది. ఈ రంగాల్లో పురోగతి సాధించేందుకు అవసరమైన ఉద్దీపనలూ కీలకమంటున్నారు. దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా పురోగతి ఎలా అన్నదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. తాజా గణాంకాలను బట్టి వ్యవసాయం దాని అనుబంధ రంగాల నుంచి రూ.53,635 కోట్లు రాబడి చూపాలని లక్ష్యం పెట్టుకున్నారు. పరిశ్రమల నుంచి, సేవా రంగాల నుంచి ఇదే స్థాయిలోనే ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లా ఆదాయంలో 2022-23లో పరిశీలిస్తే వ్యవసాయం నుంచి 32.76 శాతం, పరిశ్రమల నుంచి 37.02 శాతం, సేవారంగాల నుంచి 30.22 శాతం ఆదాయం ఉన్నట్లు తేల్చారు. ఇప్పుడు దాన్ని పెంచాల్సి ఉంది. అయితే ఏ రంగంలోనూ ఇప్పుడు ఆశాజకనంగా లేదు. వ్యవసాయం చూస్తే ఖరీఫ్‌లో కరువు వచ్చింది. గతేడాదీ రబీలోనూ కరువు వెంటాడింది. ఇప్పుడు 44 శాతం విస్తీర్ణంలో ఖరీఫ్ సాగు జరిగింది. సుమారు రూ.2 వేల కోట్లకు పైగానే ఉత్పత్తుల చేజారిన రూపంలో రైతులకు నష్టం జరిగింది. రబీలోనూ పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి. ఈ పరిస్థితిలో వ్యవసాయంలో క్షీణత తప్ప పెరుగుదల సాధ్యమా? అనేదీ ఆలోచించాలి. పంటల ధరలు పడిపోయాయి. ప్రధానంగా పొగాకు, శనగ, పత్తి, వరి, మొక్కజొన్న, మిర్చి తదితర పంటల ద్వారానే ఆదాయం వస్తుందని అంచనా వేశారు. ఇప్పుడు ఈ పంటల్లో దేనికీ ధర లేదు. పొగాకు మార్కెట్‌లో సంక్షోభం కొనసాగుతోంది. వేలం పరిస్థితి ఎలా ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. బర్లీ పొగాకు రైతుల కష్టాలు తీరలేదు. శనగలు కోల్డ్‌స్టోరేజీల్లో ఉన్నాయి. ఇలా ఏ పంటకూ ధరల్లేక రైతులు నష్టాల పాలవుతున్నారు. పండ్లతోటల రైతులు అకాల వర్షాలకు దెబ్బతిన్నారు. పాడిపరిశ్రమ ఆశించిన పురోగతిలో లేదు. జిల్లా డెయిరీ మూతపడే ఉంది. ఈ రంగంలో ఇదే అడ్డం పడుతోంది. ట్రంపు సుంకాలతో ఆక్వా ఎగుమతుల్లోనూ ఇక్కట్లు వచ్చాయి. ఈ పరిస్థితిలో వ్యవసాయ రంగంలో పురోగతి ప్రశ్నార్థకంగా మారింది. పారిశ్రామిక రంగంలో చూస్తే గ్రానైట్ ఒక్కటే జిల్లాలో కనిపిస్తోంది. ఈ రంగంలోనూ ఇదే పరిస్థితి. ఎగుమతులు తగ్గాయి. జీఎస్‌టీలు, ఇతర ప్రోత్సాహకాలు లేనందున చాలా కాలంగా గ్రానైట్ రంగం ఇబ్బందుల్లో ఉంది. వేలాది పాలిషింగ్ యూనిట్లు మూతపడ్డాయి. రాయి దొరకనందున చిన్న పరిశ్రమలు ఇబ్బందులు పడుతున్నాయి. ఎగుమతులతో పెద్దపెద్ద రాజకీయనేతలు, వ్యాపారుల లాబీయింగులో ఉన్న కొందరే ఆదాయం పొందుతున్నారు. ఇక్కడ పరిశ్రమలకు ప్రోత్సాహం కరువైంది. ఇక కనిగిరి, దొనకొండ వద్ద పరిశ్రమలు జాడే లేదు. పలకల పరిశ్రమ మూతపడింది. పొగాకు, జిన్నింగు మిల్లులు, చిన్నచిన్న పరిశ్రమలున్నాయి. పరిశ్రమల్లో ఎవరిని కదిలించినా ఆశాజనకంగా కనిపించడం లేదు. కారణం ఆయా రంగాలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు లేవు. కరెంటు ఛార్జీలే భారాలుగా మారాయి. ఇక సేవారంగంలో జిల్లాను పరిశీలిస్తే రియల్‌ఎస్టేట్ వ్యాపారం తప్ప ఏమీ లేదు. ఇప్పుడు రియల్‌ఎస్టేట్ రంగం పడకేసింది. దీని వల్ల నిర్మాణరంగం, దాని అనుబంధ వ్యాపారాలు తగ్గిపోయాయి. ఈ రంగంలోనే రూ.కోట్లలో వ్యాపారాలుంటాయి. ఇప్పుడు సగానికి సగం కూడా లేవంటున్నారు. రవాణా, విద్యాసంస్థలు, బ్యాంకింగు, తదితర రంగాలనుంచి ఆదాయం ఆశిస్తున్నారు. విద్యాసంస్థలకు ఫీజురీయింబర్స్ రాక ఇక్కట్లు పడుతున్నారు. ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ సేవలూ సరిగ్గా అందటం లేదు. ఇలా మూడు కీలకరంగాల్లో పరిణామాలు పురోగతిలో కనిపించడం లేదు. ప్రభుత్వం జోక్యం చేసుకుని సరిదిద్దితే తప్ప సంక్షోభాలు తొలగిపోవు. ఇది జరగకుండా మాటల్లో తప్ప వృద్ధి రేటు సాధ్యం కాదని గుర్తించాలి.

మంత్రి స్వామిని కలిసిన కలెక్టర్

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-శింగరాయకొండ

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ రాజ బాబు మంగళవారం నాడు తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలపై ఇరువురు చర్చించారు.

డీజీపీని కలిసిన ఎస్పీ ఉమామహేశ్వర్

డిజిపికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తాని మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు.

ప్రతి రైతుకూ యూరియా

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో పంటలు పెట్టిన ప్రతి రైతుకూ యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యూరియా పంపిణీ చేసే రైతు సేవా కేంద్రాల వివరాలు ముందుగానే రైతులకు తెలియజేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రాలు, పిఏసిఎస్ 27 కేంద్రాల ద్వారా 465 మెట్రిక్ టన్నుల యూరియాను 4,236 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 60 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు.

నార్కోటిక్ చట్టాలపై పోలీస్ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గంజాయి, ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, వాటిని జిల్లాలో పూర్తిస్థాయిలో కట్టడి చెయ్యాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సంకల్పించారు. ఆ దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. దానిలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈగల్ సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ లో భాగంగా మంగళవారం స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎన్‌డిపిఎస్ చట్టాలు వాటి అమలు విధానాలపై జిల్లాలోని పోలీస్ సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్బి ఇన్స్పెక్టర్‌లు జి.నారాయణ, ఎం.రాంబాబు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాసరావు, ఈగల్ సెల్ ఇన్స్పెక్టర్ జీ.రవికుమార్ పాల్గొన్నారు.

మహిళల కోసం నేటి నుంచి ఉచిత వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వస్థనారి-సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు, గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు అన్ని చోట్లా వైద్య శిబిరాలను జిల్లాలో బుధవారం నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు చేపడుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయమ్మ తెలిపారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలో ఉన్న బాపట్ల ఏరియా వైద్యశాలలో బుధవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. శిబిరాల్లో అధిక రక్తపోటు(హైబీపీ), మధుమేహం(షుగర్), ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ తదితర పరీక్షలు చేపట్టనున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డు తీసుకుని తమ సమీప ఆరోగ్య శిబిరానికి వెళ్ళి ఉచితంగా వైద్యసేవలు పొందాలని డాక్టర్ విజయమ్మ కోరారు.

డిఎంహెచ్ఒ డాక్టర్ విజయమ్మ

కారుమంచి కాలువ మరమ్మతులు తక్షణమే ప్రారంభించాలి

రైతుసంఘం డిమాండ్

ఎస్ఈకి అర్జీ ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కారుమంచి మేజర్ కాలువ మరమ్మతు పనులను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఎన్ఎస్‌పీ కార్యాలయం వద్ద ఎస్.ఈ. వరలక్ష్మికి నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఒంగోలు బ్రాంచ్ కెనాల్ నుండి వెళ్లే ఈ కాలువ 2021లో మధుకాన్ గ్రానైట్ క్వారీ పరిసరాల్లో ఒక పక్క పూర్తిగా జారిపోవడంతో, దిగువ ప్రాంతంలోని సుమారు 25 వేల ఎకరాలకు నీటి సరఫరా అందడం లేదన్నారు. అప్పటి ప్రభుత్వం తాత్కాలికంగా 40 క్యూసెక్కుల నీరు నడిపే విధంగా ప్రత్యామ్నాయ కాలువను ఏర్పాటు చేసినా, శాశ్వత మరమ్మత్తులు చేపట్టలేదని గుర్తు చేశారు. రైతుల దశలవారీ ఆందోళనల తరువాత ఇటీవల ప్రభుత్వం రూ.2.63 కోట్లు మంజూరు చేసినట్లు నేటి పారుదల శాఖ వెల్లడించిందని నాయకులు ఎస్ఇ దృష్టికి తెచ్చారు. నిధులు మంజూరు అయినా పనులు ప్రారంభించకుండా సాంకేతిక అనుమతులు రాలేదన్న కారణంగా అధికారులు పనులు వాయిదా వేస్తున్నారని రైతు సంఘం నేతలు ఆరోపించారు. గతంలో గ్రానైట్ క్వారీ యాజమాన్యం తమకు కాలువ భూమి ఇస్తే పక్కగుండా కొత్త కాలువ కడతామని ప్రతిపాదించిందని, కానీ అది అమలులోకి రాలేదని నేతలు గుర్తు చేశారు. ప్రస్తుతం సాంకేతిక అనుమతుల జాప్యానికి కూడా క్వారీ ప్రభావమే కారణమని అనధికారిక చర్చ జరుగుతోందని వారు తెలిపారు. అదే సమయంలో, గోనుగుంట మైనర్ నుండి కింది పొలాలకు వెళ్లే పంటకాలువలపై యాపిల్ గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ యాజమాన్యం వ్యర్థాలు డంప్ చేయడం వల్ల నీటి ప్రవాహం ఆగిపోతోందని రైతునాయకులు ఆరోపించారు. కాలువలను ఆక్రమించి రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ యూనిట్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతుల అనుమానాలకు తావులేకుండా ప్రభుత్వం తక్షణమే సాంకేతిక అనుమతులు ఇచ్చి, కాలువ మరమ్మతు పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, కాలువ ఆక్రమణలు తొలగించి, రైతుల పంటలకు నిరంతరాయంగా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె.మాబు, జిల్లా సహాయ కార్యదర్శి బెజవాడ శ్రీనివాసరావు, కొల్లూరు వెంకటేశ్వర్లు, మాదాల నరసింహారావు పాల్గొన్నారు.